27-3-1992 శుక్రవారం 12 పేజీలు సంపుటి :63 సంచిక :13 విడిప్రతి : రు. 1.50 లు

Regd. No. H.N.L. 18

# జమీన్‌రైతు

కలర్ ఆటో జెరాక్స్
మరియు
లామినేషన్ సౌకర్యం కలదు
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా, నెల్లూరు, ఫోన్ - 23649

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

ఎజసిసి పెనాల్టీ నిజమేనా?

## సోమశిలలో లక్షల స్వాహా?

ఆదినుంచీ పట్టపగలు దోపిడీకి ప్రసిద్ధి చెందిన సోమశిల ప్రాజెక్టులో కొత్తగా ఒక నిట్టనిలువు దోపిడీ వార్త విన్పడుతూంది! కొండ చరియలు విరిగిపడి, కాలువ పూడిపోయిందనే సాకుతో అధికారులు దాదాపు 30 లక్షలు దిగమ్రింగడానికి పైళ్లు రెడీ చేసి పెట్టి వున్నారని విశ్వసనీయంగా తెలుస్తూంది. మరీ ఆందోళన కల్గించే విషయమేమిటంటే, ఈ తప్పుడు పనికి తిరుపతి ఎజసిసి సభలను సాకుగా చూపడం.

సోమశిల ప్రాజెక్టు నుంచి కండ్లేరు రిజర్వాయర్‌కు వెళ్లే కాలువ మూడు కిలో మీటర్ల దూరం ఒక కొండ పైన నడుస్తుంది. కలువాయి, కుల్లూరు చెరువులకు అప్పుడు ఈ కాలువ ద్వారానే నీరు సరఫరా చేస్తున్నారు. కొండను తొల్చి, కాలువ కట్టడం వల్ల, పై నుంచి వర్షాలకు రాళ్లు, రప్పలు, మట్టి జారిపడడం సహజం. అయితే డిజైనింగ్ సమయంలోనే ఈ పరిణామాన్ని దృష్టిలో పెట్టుకొని 16 మీటర్ల లోతున్న కాలువకు మూడు స్థాయిలలో బెర్మ్‌లు ఏర్పాటు చేశారు. మెట్ల వలె కన్పడే ఈ బెర్మ్‌లు కొండ చరియ విరిగిపడడాన్ని తొంభై శాతం నివారిస్తాయి. తక్కిన 10 శాతం ప్రమాదాన్ని తప్పించడానికి కాలువ పై భాగం నుంచి, కొండ ఏటవాలులో కొంత భాగం సిమెంట్‌తో లైనింగ్ చేశారు. అందువల్ల అడపాదడపా ఏ రాయో, రప్పో జారి వచ్చి బెర్మ్‌లపై పడడం తప్ప, కాలువను పూడ్చి వేసే పరిమాణంలో జరగడం అసాధ్యం. అసహజం.

కాని, ప్రాజెక్ట్ ఇంజనీర్లకు మాత్రం ఇప్పుడు రాళ్ల "స్లిప్" లు ఉన్నట్లుండి దర్శనమిచ్చాయి. రాజకీయ వాదుల నుంచి వచ్చే 'స్లిప్'లకు న్యాయం చేయడానికి ఈ రాళ్ల స్లిప్‌లు కనిపెట్టారో; లేక ఇటీవల చిల్లర మల్లర దోపడీలు లేక ఖాళీ అయిన జేబులు కొన్ని స్లిప్‌లతో నింపుకోవాలను కున్నారో తెలియదు గాని, వున్నట్లుండి 30 లక్షల రూపాయల విలువకు ఈ పేరుతో బిల్లులు తయారు చేశారు. ఏ సింగిల్ బిల్లు 50 వేల విలువ మించకుండా 50 నుంచి 60 మంది కాంట్రాక్టర్లు, చిన్నచిన్న రీచ్‌లలో కాలువలో పడిన కొండ చరియలను తొలగించినట్లు రికార్డు చేశారట. అన్నీ నామినేషన్ పై ఇచ్చిన పనులే. ఛోటా, బడా కాంగ్రెస్ వాదులు పలువురు గాలికి పోయే ఈ పేలపిండిని తమ కర్పణం చేసుకున్నట్లున్నారు. ఒక ఎమ్మెల్యే కుమారుడు ఈ సిండికేట్‌కు నాయకత్వం వహించి నట్లున్నాడు. ఎజసిసి సభల నిర్వహణకు నిధులు పంపమని తమకు వర్తమానం వచ్చిందని, అందువల్ల హడావుడిగా ఈ దొంగ బిల్లుల గోల్మాల్ సృష్టించవలసి వచ్చిందని అధికారులు చెప్తున్నారట.

ఎజసిసి కోసం ఏవేవో మూటలు కట్టి, ఎవరికో ముడుపులు చెల్లించవలసి వుందంటే నమ్మలేము. ఇది నూటికి నూరుపాళ్లు దోపిడీకి చూపెడుంటి సాకు తప్ప, నిజమైన వాదంగా కన్పించడం లేదు. ఎజసిసి కోసం ఎవరూ చిల్లి గవ్వ దండనవసరం లేదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్థన రెడ్డి బహిరంగంగా ప్రకటించారు. అటువంటి అపోహలు, అపార్థాలకు ఆస్కారం లేకుండడానికె మంత్రులు, అధికారులను ఆ ఛాయలకు కూడా రానివ్వడం లేదు. పీత కష్టాలు పీత వన్నట్లు, నిధుల తంటాలేవో పైపైన పడుతున్నారు తప్ప, ప్రజల నుంచి, ప్రభుత్వ పథకాల నుంచి దోచుకునే ప్రయత్నం జరిగినట్లు ఇప్పటి వరకు వినలేదు. కాగడా వెలిగించి వెతికినా, భూతద్దం పెట్టి చూసినా ఇటు ప్రతి పక్షాలు, అటు ప్రత్రికేయులు ఈనాటి వరకు ఆ పోబిడి కన్పెట్ట లేకున్నారు. ఈ పరిస్థితులలో ఎజసిసి సాకుతో ఇంత పెద్ద దుర్మార్గం జరగడం ఘోరం. ఉన్నత స్థాయిలో ఎవరైనా జోక్యం చేసుకొని తక్షణం ఈ దోపిడిని నిలపాలి!

### తక్షణం ఈ దోపిడీ ఆపండి!

దొంగబిల్లుల దోపిడియే కాదు — ప్రాజెక్ట్ పరిధిలో ఇంకా పలు అక్రమాలు విన్పడుతున్నాయి. మెకానికల్ డివిజన్‌లో వున్న భారీ యంత్రాలను దుర్వినియోగ పరుస్తున్నారన్నది ఒక ప్రధాన ఆరోపణ. ఉన్న రెండు పొక్లయిన్‌లలో ఒక దానిని కుడి కాలువ 3/0 కిలోమీటరు వద్ద కొండ చరియ రిపేరుకు వాడుతున్నారు. ఇంకా లైనింగ్ పూర్తి కానందువల్లనో, ఏమో ఈ ప్రదేశంలో మాత్రం 'స్లిప్'

కొరవ 8 పేజిలో


## NCS COACHING INSTITUTE

Estd. 1983
Phones: 23538, 26648

రోహిణి నగర్, ముత్తుకూరు రోడ్, నెల్లూరు - 524 004.

జూనియర్ ఇంటర్ పరీక్షలు వ్రాసే విద్యార్థులకు 14.4.92 తేది నుండి

**PRE-EAMCET**

శిక్షణ తరగతులు ప్రారంభం

45 రోజులు శిక్షణ, హాస్టల్ వసతి, నెల్లూరు టౌన్‌లోని బాలికలకు ప్రత్యేక బస్ సౌకర్యము. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే జూనియర్ ఇంటర్ సిలబస్‌ను రివైజ్ చేస్తూ EAMCET - 93 దృష్టిలో నుంచుకొని లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ మరియు జువాలజీలలో అత్యుత్తమ శిక్షణ. వివరాలకు 10.4.92 లోగా దయచేసి NCS ఆఫీసు నందు సంప్రదించండి.

## NCS RESIDENTIAL JUNIOR COLLEGE

ROHINI NAGAR, NELLORE - 524 004. ✆ : 23538, 26648

ఇతర కళాశాలల యందు జూనియర్ ఇంటర్ చదివిన విద్యార్థులు కూడా మా కళాశాలలో సీనియర్ ఇంటర్‌నకు ప్రవేశము కలదు. నెల్లూరు పట్టణములో నివశించు విద్యార్థులకు సెమి - రెసిడెన్షియల్ వసతి కలదు. సీనియర్ ఇంటర్ క్లాసులు 15-5-92 తేది నుండి ప్రారంభమగును. M.P.C., Bi.P.C., గ్రూపులు ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలలో.

కె. ఎస్. రావు
కరస్పాండెంట్

# పినాకిని తీరం

స్వోత్కర్షలు –

## నీతుల వల్లింపులు

దిగిపోతున్న జి.ప్ర.ప ఛైర్మెన్ శ్రీ నేగా నారసింహా రెడ్డి జిల్లా ఆ మూల నుంచి ఈ మూల వరకు వీడ్కోలు సన్మానాలు అందుకుంటూ చేస్తున్న ప్రసంగాలు వాస్తవంగా పూరవ పెట్టినట్లున్నాయి; పూసిన తిరక్క పుక్కిరి బిక్కిరి చేసేస్తున్నాయి; అన్ని చోట్లా ఒకటే రికార్డు– మాటలలో గాని, భావాలలో గాని, మరెందులో గాని మార్పే లేదు. ఏ రాజకీయ నాయకుని ఉపన్యాసాలన్నా వరుసగా విన్నా, చదివినా ఇట్లనే వుంటాయే !

నారసింహారెడ్డి గారి వీడ్కోలు పర్యటన ప్రసంగాలు ఒక ఘట్టం ముగిసి, రెండో ఘట్టం ప్రారంభమైనట్లుంది. మొదటి దశలో తిట్లు, శాపనార్థాలు. ఎవర్ని అంటారా – పంచాయతీ రాజ్యాధి పతులకు కళ్ళు మూసినా, కళ్ళు తెరచినా కనపడేది తమ అధికార కోరలు పూంటరికిన ముఖ్యమంత్రి జనార్దన రెడ్డి. వారి అసంతృప్తి, ఆగ్రహం, అక్కసు అర్థం చేసుకోలేనివి కావు; ఆక్షేపించ దగినది కూడా కాదు; మానవ సహజమైంది. నేటి ప్రధాని, నాటి ముఖ్యమంత్రి పి.వి. 'జై ఆంధ్ర' వుద్యమానికి పోసిన ఆజ్యాలలో ఒకటి నాటి జిల్లా పరిషత్తు ఛైర్మెన్లను పున్నపళంగా కుర్చీలలో నుంచి క్రిందకు త్రోయడం! ఆకదుపు మంట తోనే ఆ వుద్యమానికి ఛైర్మన్లందరూ కలసికట్టుగా నడుంబిగించి నాయకత్వం వహించారు. లేకుంటే ఎప్పుడూ రంగంలోకి రాని మన మేగోర వీధుల్లో గాడిదల వూరేగింపును జరిపే వారా!

తొలిదశ పాతదై పోయింది; ఆ రికార్డూ అరిగి పోయింది. ఇప్పుడు రెండో దశ – కొత్త రికార్డు వినిపిస్తున్నారు. ఈ సారి అన్నీ స్వోత్కర్షలు, నీతుల వల్లింపులే. జి.ప్ర.ప. ఛైర్మెన్‌గా ఆయన రాజకీయాల కతీతంగా పరిపాలించారంట; తన హయంలో న్యాయం నాలుగు పాదాలతో నడిచిందట; అభివృద్ధి కార్యక్రమాలు ఐదు కాళ్ళతో పరుగెత్తాయట; ఇప్పుడు రాజకీయాలు జేబులో డబ్బు, చేతిలో కర్ర వుండే వారివేనట. ఈ సారి తాను జి. ప్ర.ప. ఛైర్మెన్ పదవికి పోటీ చేయబోరట. ఇవి ప్రసన్న నారసింహుని పలుకులు!

తన సంగతి, తన పరిపాలన సంగతి పరులు మంచిగా చెప్తే సొగసుగాని, తన సంగతి తాను చెప్పుకుంటే ఏమి విలువ ? నారసింహా రెడ్డి గారుఅవినీతిపరుడు కాదు; ఆ మసి ఆయనకు అంట లేదు. కాని తన నిత్యపాలన అవినీతికి అతీతంగా సాగిందని, న్యాయంగా జరిగిందని, వ్యక్తుల పలుకుబడులు, రాజకీయ ప్రభావాలు లేకుండా ముక్కుసూటిగా వ్యవహరించామంటే నమ్మడం సాధ్యం కాదు? ఆయన చెప్పుకున్నంత పరిశుద్ధంగా మున్నాటికీ జరుగలేదు. ఒక్క టీచరు బదిలీ అయిన పూరకే జరిగిందా ? నియమ నిబంధ నలకు అనుగుణంగా జరిగిందా? వ్యక్తుల ప్రమేయానికి లోనుగాకుండా జరిగిందా ? పార్టీ పరంగా తప్పు అర్హతానర్హతలు వుచితానుచితాలను బట్టి జరిగిందా ? అభివృద్ధి కార్యక్రమాల విషయంలో పక్షపాత వైఖరి లేదా ? ఆయన వారికి అకుల్లో, కాని వారికి కంచాలలో వడ్డించడ మామూలు మార్గంలో ఎన్ని జరిగాయి? ఏమి జరిగాయి ? సిఫారసు లేని అభాగ్యులు, మెప్పించ లేని దరిద్రులు, రాజకీయ అనుబంధం లేని దౌర్భాగ్యులు ఎందరు అల్లాడి పోలేదు? ఎందరు కష్టనష్టాలకు గురి కాలేదు ?

ఈ రోజుల్లో రాజకీయాలలో వుండాలంటే ధనం, దౌర్జన్యం – రెండూ అవసరమే. డబ్బు దారళంగా ఖర్చుపెట్టగలవారు, నాయకులను వుపనాయకులను దండిగా కడుపారమేప గలగిన వారుతప్ప సామాన్యులకు స్థానమే లేదు; కలలో సైతం ఆశించే అర్హత లేదు. నారసింహారెడ్డి గారి ఈ మాటలు అక్షర సత్యాలే! కాని ఎన్టీ రామారావుగారు పిలచి, వలచి నారసింహారెడ్డి గారికే జి.ప్ర.ప. అభ్యర్థిత్వం ఎందుకివ్వాలి? జిల్లాలోని తెలుగు దేశంలో ఆయన తప్ప

తరువ 10 పేజిలో



తిక్కవరపు రామరెడ్డి గారి శత జయంతి ముగింపు వుత్సవంలో వారి పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన డాక్టర్ సంజీవ దేవ్. చిత్రంలో ఎడమ నుండి వరుసగా సంజీవ్ దేవ్, మేనకూరు శ్రీనివాసులు రెడ్డి, కె. బలరామ రెడ్డి, జె. ఏ. రెడ్డి, డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి

## అత్యాచారాలు ! అత్యాచారాలు !!

ప్రొద్దున దిన పత్రిక తెరిస్తే ఇదే న్యూసు; మరీ జిల్లా ఎడిషన్లు వచ్చిన తర్వాత ఈ వార్తల శాతం ఎంతో చెప్పలేము. అత్యాచారం అని ఒక చోట; అత్యాచార ప్రయత్నం అని ఇంకో చోట; వివాహిత స్త్రీ మీద మానభంగ ప్రయత్నమని ఒక పేజీలో, వివాహిత మీద బలత్కారం అని ఇంకో పేజీలో మైనర్ బాలిక మానభంగం అని ఒక చోట

**అసలువెన్ని ?**
**అగడాలెన్ని ?**
**డబ్బుకోసం ఎన్ని ?**

మానభంగ ప్రయత్నమని ఇంకో చోట. వీటిని చదువుతుంటే అప్పుడు వార్తలంటే ఇవేనా, ఇంకేమీ లేవా అనిపిస్తుంది; జుగుప్స కలుగుతుంది.

వీటిని చదివితే అసలు వెన్ని? అగడాలెన్ని? అనే సందేహం కూడా కలుగుతున్నది. జరిగేది అతి స్వల్పం..

తరువ 10 పేజిలో


నేషనల్ నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిట ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.

నేషనల్ నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి
సాంకేతిక విధానంతో తయారుచేయబడింది



20 తేది రాత్రి ప్రమాదానికి గురైన తిరుమల ఎక్స్‌ప్రెస్ ప్రమాద దృశ్యాలు, చెల్లాచెదరైన బోగీలు, నుగ్గు అయిపోయిన ఒక పెట్టె, చక్రాలు, ఇరుసులు తునా తునకలైన దృశ్యం

# ప్రమాదం బీభత్సమైనా ప్రాణాపాయం స్వల్పం !

కావలి సమీపంలోని మద్దూరు పాడు వద్ద 20 తేది రాత్రి తిరుమల ఎక్స్‌ప్రెస్ ఘోర ప్రమాదానికి గురైంది. విజయవాడ నుంచి తిరుపతి వైపు శరవేగంతో వస్తుండిన రైలు రాత్రి రెండుగంటలా యాభై నిమిషాలకు పట్టాలు తప్పి, పెట్టెలన్నీ చిందర వందరై,

**మద్దూరుపాడు వద్ద తిరుమల ఎక్స్‌ప్రెస్ బోల్తా — నలుగురి చావు !**

జిల్లా చరిత్రలో ఎప్పుడూ ఎరుగనంత దారుణాన్ని సృష్టించింది, నలుగురు ప్రయాణికులు దుర్మరణం పాలైనారు.

విశాఖ నుంచి విజయ వాడకు వచ్చే సరికే రైలు గంటకు పైగా ఆలస్యమైందట. అది కవర్ చేయడానికి డ్రైవరు రైలును శరవేగంతో నడుపుతుండినాడట. మద్దూరు పాడు దగ్గరకు వచ్చే సరికి ఉన్నట్లుండి పెద్ద శబ్దంతో, కుదుపుతో ఈ ప్రమాదం జరిగిపోయింది. ఆ ప్రదేశంలోని పట్టాలలో కొంత దూరం తుప్పుపట్టి, శిథిలమై, చేతితో పట్టుకొని వంచితే విరిగి పోయే పరిస్థితిలో వుండడమే ఈ ప్రమాదానికి కారణం అని చెప్తున్నారు. ప్రమాదానికి కారణం ఏదైనా కావచ్చు. కాని, అది జరిగినతీరు మాత్రం భయంకరంగా, చూస్తేనే గుండెలవిసి పోయేట్లుగా వుంది.

21 బోగీలు కల్గిన ఈ రైలులో మొదటి మూడు పెట్టెలూ నిరపాయకరంగా ఆ తుప్పు పట్టిన పట్టాను దాటాయి. నాలుగవ బోగీ వచ్చే సరికి అది విరిగిపోయినట్లుంది. అంతటి స్పీడులో చక్రాల క్రింద పట్టా జారిపోయి క్రింద పడడంతో ఆ పెట్టె అమాంతం అర్థం తిరిగిపోయింది. ఆ అదుటుకు వెనుక నున్న 13 పట్టాలు చిందర వందరై పోయాయి. కొన్ని పెట్టెలకు చక్రాలు ఊడిపోయి ప్రక్కకు వాలిపోతే, మరికొన్ని పట్టాలను వెదురుదెబ్బ వలె వంచి ప్రక్కకు, ముందుకు వెనక్కు అడ్డదుడ్డంగా జరిగిపోయాయి. దీని ఫలితంగా పైనున్న కరెంట్ తీగలు తెగి ముక్కలై పడిపోయాయి ఎస్ 8 అనే పెట్టె వెనుక వున్న వాటితో గ్రుద్దుకొని నుజ్జునుజ్జు అయింది. రెండు పెట్టెలు పట్టాలకు అడ్డంగా ఒక దాని ప్రక్కన ఒకటి పడ్డాయి. పన్నెండు పెట్టెలు ప్రక్కకు వాలి పోయాయి. వాటిలో ఒకటి కరెంట్ స్తంభాన్ని ఆనుకున్నది. అయితే స్థంభం కూలిపోలేదు. పెట్టెలన్నీ రైలు కట్టపైనే పడ్డాయి తప్ప, క్రిందకు జారలేదు.

ప్రమాదపు సీను చూస్తే మాత్రం మృతుల సంఖ్య నాలుగు అంటే నమ్మలేము. టన్నుల బరువున్న ఇనుప పెట్టెలు, చక్రాలు, ఇరుసులు, స్ప్రింగులు, పట్టాలు కాగితపు ముక్కల మాదిరి, చెక్క పలకల మాదిరి తునాతునకలై పోయినా, పెట్టెల లోపలి ప్రయాణికులకు గాయాలు తప్ప, ప్రాణం పోయే పరిస్థితి ఏర్పడక పోవడం నిజంగా అద్భుతమన దగిన అదృష్టమే. ప్రయాణికులు కొందరు వెలి కలిసి బయల్దేరారట; ఆమె లేకుండానే ఆ స్వామిలో ఐక్యమై పోయారు, పాపం! ఆ కొత్త ఇల్లాలి రోదన రాళ్లను సైతం కరిగించే రీతిలో వుండింది. బిబిఐ సాంబశివ రావు, ఒంగోలుకు చెందిన కోట పార్వతమ్మ (35) యాదగ్ది కృష్ణ (37) అనే యువకుడు మృతి చెందారు. దాదాపు అన్ని బోగీల లోని ప్రయాణీకులకు దెబ్బలు తగిలాయి.

**తుప్పు పట్టిన పట్టాలపై రైలు ఎట్లా నడిపారు ?**

బుచ్చినట్లు, తిరుమల వెంకన్న చల్లని చూపే వారి ప్రాణాలను కాపాడింది. రైలు డ్రైవరు సమయ స్ఫూర్తితో వ్యవహరించి, ఎదురుగా వస్తున్న మరొక రైలును నిలపడం వల్ల మరొక ఘోర ప్రమాదం తప్పింది. లేకుంటే ఇనుపపెట్టల గుట్టపై శవాల సమూహం ఏర్పడి వుండేది.

మరణించిన నలుగురిలో తెనాలికి చెందిన ఎ. రాజశేఖర రెడ్డి (27 అనే యువకుడిది విషాద మరణం అతడికి పెళ్లయి కేవలం రెండున్నర రోజు గడిచింది; తిరుపతి స్వామిని దర్శించుకోవడానికి నూతన వధువుతో

ప్రమాదం వార్త అందగానే నెల్లూరు జిల్లా కలెక్టర్ శ్రీ కె. రాజా, ఎస్.పి శ్రీ భూపతి బాబు క్షణాలలో ఆ స్థలానికి బయల్దేరారు. రైల్వే అధికారులూ పరుగున వచ్చారు. ఉదయం ఆరుగంటల లోపల అధిక భాగం ప్రయాణీకులను బస్‌లలో, రైలులో గమ్యస్థానాలకు; గాయపడిన వారిని కావలి ఆస్పత్రికి చేర్చారు. జేసిస్ క్లబ్, సత్యసాయి సేవా సమితి వాలంటీర్లు సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. కావలి ఎమ్మెల్యే శ్రీ యానాది రెడ్డి అల్పాహారం ఏర్పాటు చేశారు. డాక్టర్

కొరవ 7 పేజిలో

# 40 ఏళ్ల నాడు మెయిల్ కూడా ఇదే రీతిలో పల్టీ కొట్టింది !

కావలి వద్ద మొన్న జరిగిన ఘోరమైన రైలు ప్రమాదం గత నలభై ఏళ్లలో రెండవది. మధ్యలో చిన్నచిన్నవి అనేకం జరిగి వుండ వచ్చుగాని 1950 మార్చి 3 తేది సూళ్లూరుపేట సమీపంలో జరిగిన హౌరా మెయిల్ ప్రమాదం అతి పెద్దది; దాని తర్వాత మొన్న కావలి వద్ద జరిగిన తిరుమల ఎక్స్‌ప్రెస్ ప్రమాదం ఘోరమైంది. విచిత్రం - రెంటిలోనూ ప్రమాదాలు ఎంత భయంకరమైనవో, ప్రాణనష్టాలు అంత తక్కువ!

మొన్న జరిగిన ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో మొత్తం 21 బోగీలు వుండగా, 1950 లో ప్రమాదానికి గురియైన మెయిల్‌కి వుండినవి

**పాత కొత్త ప్రమాదాల పోలిక !**

తొమ్మిదంటే తొమ్మిది పెట్టెలు. అప్పటిమెయిల్ మద్రాసు నుండి వస్తూ, నెల్లూరుకు 61 మైళ్ల దూరంలో సూళ్లూరు పేటకు దక్షిణంగా కొందూరు అగ్రహారం వద్ద రాత్రి 11.20 కి పట్టాలు తప్పింది; ఒక్క పెట్టె తప్ప, ఇంజన్‌తో సహా తక్కినవి నుగ్గు నుగ్గై పోయాయి. మొన్న తిరుమల ఎక్స్‌ప్రెస్ నెల్లూరు వైపుకు వస్తూ కావలికి ఉత్తరం మద్దూరుపాడు వద్ద వేకువ 2.50 సమయంలో పట్టాలు తప్పింది; 21 పెట్టెల్లో 15 పల్టీ కొట్టాయి. అప్పుడు సింగిల్ లైనే ; ఇప్పుడు డబుల్ లైన్ వున్నా ప్రమాదానికి గురియైన తిరుమల పెట్టెలు రెండు లైన్లకు అడ్డదుడ్డంగా పడిపోయాయి

అప్పుడు మెయిల్‌కు బొగ్గుతో నడిచే కెనడా ఇంజన్ వుండేది; అది రేస్ గుర్రం వలె అతి వేగ మనిపించేది. పోతుంటే గుండె లదిరేవి. ఇప్పుడు రైళ్ళు విద్యుచ్ఛక్తితో నడుస్తున్నాయి; వీటి వేగంతో పోలిస్తే వాటి వేగం లెక్కలోకి రాదు.

41 ఏళ్ల నాటి మెయిల్ ప్రమాదంలో మృతుల సంఖ్య 6, గాయపడిన వారు 46 మంది. ఇప్పుడు తిరుమల ప్రమాదంలో చనిపోయిన వారు నలుగురు; తీవ్రంగా గాయపడిన వారు 30 అప్పుడు చనిపోయిన ఆరుగురిలో ముఖ్యురాలు మద్రాసు కార్పొరేషన్ డాక్టర్


## హెల్పర్లు కావలెను

మా ఫ్యాక్టరీలో బైండింగ్ మిషన్లు ప్రింటింగ్ మిషన్ల వద్ద పని చేయుటకు ఉత్సాహ వంతులైన యువతీ యువకులు హెల్పర్లుగా కావలెను. కనీస విద్యార్హత 10 తరగతి పాస్ లేక ఫెయిల్. అనుభవం గల వారికి ప్రాధాన్యత. 1.4.92 నుండి 7.4.92 లోగా సంప్రదించండి

నయాగర బుక్స్ ప్రై. లి.,
ప్లాట్ నెం. 205, ప్రమీ ఆటో ఎదురు వీధి,
ఆటోనగర్, నెల్లూరు. 524 004.



## ఉత్తరక్రియలు



మా తండ్రి

### యింతా రామిరెడ్డిగారు

21.3.92 తేది శనివారము సాయంత్రం స్వర్గస్థులైనారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి ఉత్తర క్రియలు 1.4.92 తేది బుధవారం నెల్లూరు సుబేదారుపేటలోని మా స్వగృహమందు జరుగును.

కాన తెలుపవడమైనది.

భార్య : సుబ్బరామమ్మ

కుమారులు :

Dr. జితేంద్ర రెడ్డి B.V.Sc, M.Sc., (Vety)

నాగరవీంద్రా రెడ్డి B.Sc., B.L,

మహేంద్రా రెడ్డి M.Tech., M.I.E., M.I.G.S.,

# శ్రద్ధాంజలి



అణు – విద్యుత్, థర్మల్ – విద్యుత్

స్టేషన్ల నిర్మాణంలో స్వయంకృషితో అసాధారణ ప్రజ్ఞావంతుడుగా మన దేశంలో అత్యున్నత స్థానాన్ని
ఆక్రమించి, ఖ్యాతినార్జించిన నెల్లూరు వాడు

స్నేహశీలి, మృదుభాషి, నిరాడంబరుడు

మా కుటుంబ ఉన్నతికి కారకుడైన మంచి మనిషి

## రావి జనార్ధన చౌదరి B.Sc., B.E గారు

(Er. R.J. Chowdary, Mg. Director, P.E.S. Engineers Pvt. Ltd. Pressteels, Hyderabad)

(ఈదూరు, స్వర్గీయ రావి సుబ్బరామానాయుడు గారి కుమారుడు)

ఆకస్మికంగా 18.3.92 తేది స్వర్గస్థులైనారు. వారి ఆత్మకు భగవంతుడు చిరశాంతి కలుగ జేయాలని ప్రార్థిస్తూ, శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

| | | |
|---|---|---|
| చిన్నాయనలు | : | రావి వీరప నాయుడు, లింగయ్య నాయుడు, జయరామా నాయుడు, దశరథ రామా నాయుడు, గోపాల కృష్ణ చౌదరి. |
| మేనత్తలు | : | సరుపూరు ఈశ్వరమ్మ, సరుపూరు సీతమ్మ, మద్దినేని నీలవేణమ్మ |
| సోదరులు | : | రావి రమణయ్య నాయుడు, శ్రీనివాసులు నాయుడు, సుధాకర్ చౌదరి - Chief Executive, Sarvaraya Sugars, Chellur. |
| సోదరి | : | వడ్లమూడి రమణలత |
| చిన్నాయన కుమారులు | : | రావి విజయ నాయుడు, వెంకయ్య నాయుడు, బాబు రావు, మోహన్ చౌదరి, రవీంద్ర బాబు, రమేష్ బాబు, శ్రీ హరి రావు, శ్రీధర్ |